అడల్ట్స్ ఓన్లీ కథ




# మధురాత్రి మధురం

అది వసంత ఋతువు- వెన్నెల రాత్రి.

అంతఃపురంలోని పారిజాతపు చెట్టుక్రింద రాలుతున్న పూలను చూస్తూ మహారాణి పరిమళా దేవి చిన్నబోయి కూర్చుంది.

అర్ధరాత్రి దాటి చాలాసేపైనా మహారాజు జాడేలేదు.

'ఈ రాత్రి వారి హస్తబంధనపు ఒత్తిళ్ళకు తుళ్ళి తుళ్ళి పడాల్సిన ఒళ్ళు విరహపు జ్వాలాగ్నిలో సుళ్లు తిరుగుతోంది. మనసుతో సహా!



వివాహమైన కొత్తలో తననెపుడైనా ఒదిలి ఉన్నాడా మహారాజు!

ఏక వచన సంబోధన తప్పైనా అలాగే పలుకుతోంది మనసు ప్రస్తుతం.

నా అంద చందాల వర్ణనలతో అసలు తెల్లారిపోయేది కూడా తెల్సేది కాదు. ఊయల లూపే చిలిపి చేష్టలతో, జోలపాట పాడే తేనె మాటలతో నిద్రలో కూడా ఆయన పేరే పలవరించే రీతిగా మార్చాడు'

'మరిపుడేమైనది?'

''మహారాణీ...!''

చెలికత్తె పిలుపునకు ఉలిక్కిపడి తల తిప్పి చూసింది.

వినయంగా తలవంచి ''మహారాజు శయన మందిరానికి విచ్చేస్తున్నారు. మీరు మందిరంలోకి వెళ్లవలసిందిగా మనవి'' అంది.

విననట్లే కూర్చుండిపోయింది మహారాణి.

''చంద్రికా..'' ఆ పిలుపులో అధికారం బదులు నిస్తేజం.

''చిత్తం..మహారాణీ!'' అంటూ దగ్గరికొచ్చింది.

''ఈరోజు విశేషమేమిటో నీకైనా స్ఫురణకున్నదా?!''

''తమ వివాహ శుభదినం మహారాణీ!'' చెప్పింది చంద్రిక.

''అయినచో తమ ప్రభువులకేల జ్ఞాపకం లేదు?'' సూటిగా చూస్తూ అడిగింది మహారాణి.

''సంసారం చేయడానికి నేను తగనటనా..వేశ్యల చుట్టూ తిరుగుతూ ఎందులకీ రాజ్యం పరువు తీస్తున్నారు'' ఆగిపోయింది.

''రాజ్యంలోని చాలామంది పురుషులు తమ భార్యలను నిర్లక్ష్యం చేస్తూ..కొత్తకొత్తగా వెలుస్తున్న వేశ్యావాటికలకు అంకితమవుతున్నారని వినికిడి. ఈరోజు నేను వ్యాహ్యాళికని వెళితే ఒక ఇల్లాలు కంటతడిపెడుతూ నాతో చెప్పింది. మరి నాకున్నది అదే సమస్య కదా! నేనెవరికి మొరపెట్టుకోవాలి''

''బాధ పడకండి మహారాణి!''

''పడక...ఎలా స్థిమితంగా ఉండేది?!''

చెలికత్తె చంద్రిక తలవంచింది ఏం మాట్లాడాలో తెలీక.

''రాజ్యంలో మహారాజు నిత్యకృత్యాలను సమ్మతించే వాళ్లుంటారా? ఎందులకీ కామతృష్ణ! ఇదే అదనుగా భావించి ఎందరో వన్నెలాడులు తమ వయ్యారం ఒలకబోసి కోరుకున్నన్ని నగలు, రత్న మాణిక్యాలు కానుకల రూపేణా కైవసం చేసుకుంటున్నారు. ఇదిలాగే కొనసాగితే ఈ సామ్రాజ్యం ఏమైపోను?''

''మహారాణీ! ఏమిటీ వైరాగ్య అశుభ సంభాషణ?'' చంద్రిక వారించబోయింది.

మహారాణి కళ్లలో తళతళా మెరుస్తున్నాయి కన్నీళ్ళు. ఇలాంటి సన్నివేశాలు తరచుగా చూస్తూనే, మహారాణిని ఓదార్చుతూనే ఉంది చంద్రిక.

శయన మందిరం వైపు అయిష్టంగా అడుగులేస్తూ వెళుతున్న మహారాణిని చూస్తూంటే చంద్రికక్కూడా బాధేసింది.

సుగంధ శ్రీనివాస్

పరిమళాదేవిని చిన్నప్పటినుండి చూస్తున్నదే కదా! ఆ అమాయత్వం, మంచితనం. పెళ్లి చేసుకుని ఈ రాజ్యానికొచ్చేటప్పుడు మహారాణి చంద్రికను కూడా వెంట తెచ్చుకుంది తన అంతరంగిక చెలికత్తెగా!

అందుకే మహారాణంటే చంద్రికకు చెప్పలేనంత గౌరవం. ఇష్టం.

ఇద్దరు అమ్మాయిలు మహారాజును భుజాల మీద చేతులేయించుకుని తీసుకొస్తున్నారు. ప్రజలను పరిపాలిస్తూ, రక్షిస్తుండాల్సిన రాజు తుళ్లుతూ, తూళుతూ కలవరిస్తూ అరుస్తూ వస్తున్నాడు.

హంసతూలికా తల్పంపై దభాలునా పడిపోయాడు వస్తూనే.

వెంట వచ్చిన చెలికత్తెలు కిసుక్కున నవ్వేవాళ్లల్లా.. మహారాణిని చూసి ఆగిపోయారు. వయ్యారంగా నడుము తిప్పుతూ జడను సవరించుకుంటూ బయటికి నడిచారు.

ఆ దృశ్య

మెంతో ఓటమి భారాన్ని నింపింది మహారాణి మనసులో.

'నా కాలి కొనగోటికి కూడా సరిరాని వారి ముందిలా రోజూ అవమాన పరుస్తూ- మీరేమో ఆనందపడుతున్నారా?' గట్టిగా అరిచింది మనసులో.

జవాబు లేదు. ఆత్మనూన్యతా భావంతో తెల్లార్లు ఆలోచిస్తూ ఉండిపోయింది. ఇదే పని కొన్ని నెలలుగా చేస్తూనే ఉంది.

★ ★ ★

ఎప్పటిలాగే ఆ రోజూ తెల్లారింది.

ఇంకా ఆదమరిచి నిద్రిస్తున్న మహారాజు ముఖాన్ని తదేకంగా చూస్తోంది మహారాణి.

'ఎక్కడికి పోయింది ఒకనాటి క్రమశిక్షణ. కోడి కూసేవేళకే నిద్రలేచి వ్యాయామం చేసి నలుగు పెట్టించుకుని తలంటుస్నానం చేసి నా ముందుకొచ్చి మళ్ళీ సరసాలాడే అజయ జయసేనులేనా వీరు..'

'ఆ చెక్కిళ్లు, ఆ మీసాలు ఎన్నాళ్లవుతోంది తనను స్పృశించక..చెవిలో కబుర్లు చెప్పక ఎన్ని రోజులవుతోందో!'

తలలో నలగక పూర్తిగా వికసించిన మల్లెమొగ్గల్ని తుంచిపడేస్తూ, పడకను కాస్త చిందర వందర చేసి బయటికి నడిచింది.

ఎదురుగా చంద్రిక.. అన్నీ తెల్సినా ఏమీ తెలియనట్లే నిలబడింది ఆజ్ఞ కోసం.

''అలా ఉన్నారేంటి మహారాణీ! కళ్లు నిప్పు కణికల్లా ఉన్నాయి. దేహం వణుకుతోంది'' ఆదుర్దాగా చేయి పట్టి చూసింది చంద్రిక.

''చంద్రికా రాత్రంతా కునుకు లేకుండా గడిపా. ఇక నా వల్ల కాదే! నువ్వే ఏదైనా ఉపాయం చెప్పాలి'' అంటూ చంద్రిక భుజం మీద వాలిపోయింది.

మహారాణికి తాపం తీవ్రంగా ఉందని గ్రహించింది చంద్రిక. వెంటనే ప్రత్యేక మందిరానికి తీసుకుపోయి మంచిగంధపు పొడిని పసుపుతో కలిపి ఆవుపాలతో లేపనంగా తయారుచేసి ఒళ్లంతా రాసి ముచ్చటాడింది. తాపం దిగిపోయి మహారాణి కళ్లు తెరిచి చూస్తోంది.

''మోహావేశంలో నేనేదైనా తప్పుడు పని చేస్తానేమోనని భయంగా ఉంది!'' అంది అన్యమనస్కంగా.

''అందుకే మహారాజుకు వారి తప్పు తెలియజెప్పక తప్పేట్లు లేదు'' అంది చంద్రిక, మహారాణి అరికాళ్లను మర్దనా చేస్తూ.

''కానీ..ఎలా?'' అంది బాధగా.

''నాకొక్క అవకాశం ఇవ్వండి. నా స్థానంలో మీరో అందగత్తెను నియమించుకోవాల్సి ఉంటుంది. ఆ పడుచుపిల్ల చెప్పినట్లు మీరు నడుచుకోవాలి'' చెప్పింది చంద్రిక.

''ఎవరా అందగత్తె?'' ఉత్సుకతగా అడిగింది మహారాణి.

''వరుసకు నా చెల్లెలు- మధుర'' అంది చంద్రిక.

★ ★ ★

''అజయ జయసేనుల పట్టపురాణి- మహారాణి పరిమళాదేవిగారులకు వందనములు'' అంది నమస్కారము చేస్తూ.

కాస్త గర్వంగా చూసింది మహారాణి. అంతలోనే 'పేరుకే మహారాణిని..రాజు మాత్రం నా సొంతం కాదుగా!' అనుకుంది.

''తమ సమస్య గురించి విన్నాను. మీరు నన్ను ఆప్తురాలిగా భావించవచ్చు. నే చెప్పినట్లుగా నడుచుకుంటానంటే దాన్ని పరిష్కరించగలను''

కొన్ని క్షణాలాగి ''సరే!'' అంది మహారాణి.

''మహారాణీ! ఒక్కమాట. మగవాడు భార్యని రోజూ చూస్తున్నా కూడా అందం తరిగిపోకూడదు. ఇంకా పెరిగిపోవాలని అనుకుంటుంటాడు. మనలో ఆకర్షణ అస్సలు వాడిపోకూడదు. పదిమందిలో అమాయకంగా ఉండాలి. పడక గదిలో పాములా మారాలి. అపుడే మగాడు చేయి దాటిపోడు. మీరు ఒప్పుకుంటే ఈరోజు మహారాజు దృష్టిని నా మీద మరల్చి మన కథ ప్రారంభిస్తా..''

''మధురా! నువ్వు కన్యవేనా?'' అకస్మాత్తుగా అడిగింది మహారాణి. ఇంతవరకూ అనర్గళంగా మాట్లాడిన మధుర సిగ్గుపడుతూ ఔనన్నట్లు తలూపింది.

## నేహా ఉవాచ

'జూలీ' సినిమాలో సెక్స్ వర్కర్‌గా హాట్ హాట్ సీన్లలో నటించినందుకు తానేమీ అవమానకరంగా భావించడంలేదని, ఆ పాత్రకి తగిన న్యాయం చేసానని అనుకుంటున్నానని- ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో డేరింగ్‌గా జవాబిచ్చింది నేహా ధుపియా. మాజీ మిస్సిండియా అయిన నేహాకి అసలు తన తొలి చిత్రం 'ఖయామత్' కంటే మలి చిత్రం 'జూలీ' ద్వారానే మంచి పాపులారిటీ వచ్చిందని చెబుతుంది నేహా. తొలి చిత్రం హీరో అజయ్ దేవ్‌గన్ కావడం వల్ల తనకంతగా నటనకు అవకాశం లేకుండాపోయిందని వాపోయే నేహా మిస్సిండియా కిరీటాన్ని తాను సినిమా చాన్సులకి వాడుకున్నాననుకోకూడదని, అనుకోకుండా సినిమా తారనైయ్యానని సెలవిచ్చింది.



''జాగ్రత్త! మహారాజు ఈ విషయంలో పెద్దదొంగ'' అంది మహారాణి మనమిద్దరం ఇక ఈరోజు నుండి 'ఒకటి' అని అర్థం వచ్చేలా.

★ ★ ★

''ఎవరీ సుందరాంగీ?'' మహారాజు అంతఃపురంలో అడుగు పెడుతూనే అడిగాడు.

''మహారాణీగారి కొత్త చెలికత్తె'' చెప్పిందొక చెలికత్తె.


''పిలిపించండి'' ఆజ్ఞాపించి తన మందిరంలోకి వెళ్లాడు.

ఘల్లు ఘల్లుమనే మువ్వలు మోగుతుంటే వయ్యారానికి వణుకును జమ చేసి వచ్చి ముందర నిలబడింది మధుర.

''వాహ్! నీ అద్భుత సౌందర్యం..మా రాజ్యంలో తిరుగాడడం మా పూర్వ జన్మ సుకృతం. ఏమి నీ తియ్యని పేరు?'' అడిగాడు నవ్వుతూ.

''మధుర'' అంది తేనెలో చక్కెర వేసినట్లు.

''నిజంగానే తియ్యనిదిలా ఉందే! మరి రుచి చూడొచ్చా?'' ఎలాంటి మొహమాటం లేకుండా ఆడవాళ్లని దారిలోకి తెచ్చుకునే మహారాజు గడసరితనానికి లోలోన ఆడదానిగా ప్రశంసించింది




మధుర.

ఇలా సమ్మోహనంగా పలకరిస్తే..అదీ మహారాజైతే ఎంతమంది తమను తాము అర్పించుకోవడానికి వెనుకాడుతారు?

మనసులో మరోటి ఆలోచిస్తూ ''చీకటైతేనే మరి. చీకట్లోనే మరి. అలా మూడు రోజులు..నన్ను మీరేమీ చేయకూడదు. నేను మీతో సరసాలాడాలి. ఆ సమయంలో మీ నిగ్రహం పరీక్షించిన పిదప నాలుగో రోజున మీ అభీష్టం. ఇదీ మా ఆచారం! ఇంతలో మీరేదైనా బలహీనతకు లోనై మాట తప్పితే నేను కోరుకున్నదివ్వాలి. అలాగైతేనే..'' ఆగింది.

''....మరి కదూ!'' అని అందంగా నవ్వాడు.

''...నువ్వే కాదు. నీ పద్ధతి కూడా భేష్. మరి మాకు నిగ్రహ పరీక్ష ఈరోజు నుండైనా సమ్మతమే!'' అని మీసం మీదికి చేతిని పోనిచ్చాడు.

''ఒక హామీ ఇవ్వాలి తమరు. మద్యపానము చేసిననూ మీరు ఓడినట్లే'' అంది తిరిగి.

''నీ కోసం సర్వస్వాన్నీ త్యజించెదము. మద్యపానమెంత?'' అని మధురను కొంటెగా చూశాడు.

''కలువలు పూసే వేళ..!'' అంటూ సిగ్గుతో కదిలింది ఇంకా కట్టిపడేసే నడకతో.

జరిగిన విషయం ఆ తర్వాత జరుగబోయే తతంగమంతా మహారాణికి మొదటే వివరించి చెప్పింది. అది వింటున్న మహారాణికి ఒళ్లు పులకరించింది.

★ ★ ★

మొదటిరాత్రి మహారాజును నఖశిఖ పర్యంతం పెదాలతో తాకాలి. రాజు ఈ పనులకు చలించకూడదు. చేతులతో రాజు శరీరాన్నంతా స్పృశించాలి. కురులను విడి పాయలుగా విడదీసి మహారాజు


# ఉత్తర భారత యాత్రలు



| | Frequency | Fare Rs. |
|---|---|---|
| 1. Delhi-Mussoorie-Haridwar- Rishikesh-Lakshman Jhoola-Delhi | Tue / Friday | 1,300/- |
| 2. Delhi-Jaipur-Agra-Mathura-Delhi *(By Volvo Coach with A.C Room Accommodation)* | Mon / Wed / Friday | 1,900/- |
| 3. Delhi-Shimla-Kullu-Manali-Rohtang pass-Chandigarh-Kurukshetra-Delhi. | Friday | 5,000/- |
| * ***With Veg. Food, by A.C.Coach, A.C.Room Accommodation at Chandigarh & Non A.C Room Accommodation at Rest of the Places*** | Thursday | 6,900/-* |
| 4. Delhi-Chandigarh-Kullu-Manali-Dalhousie-Vaishno Devi-Amritsar-Delhi. | Monday | 6,500/- |
| 5. Delhi-Badrinath- Kedarnath-Delhi | Mon / Friday | 4,500/-* |
| 6. Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi | 1st & 3rd Friday | 7,000/-* |

*Includes vegetarian food enroute. Fare includes twin sharing room accommodation for tour Nos.1 to 4 and sharing accommodation for tour Nos.5 & 6, transport and guide services. We are running L.F.C. / L.T.C. tours. All tours are by Super Deluxe Buses, starting from our New Delhi Office.



*Contact our offices for Advance reservations at :*

| | |
|---|---|
| **Mumbai** | **Tel. 2432 6895** |
| **Chennai** | **Tel. 2538 5253** |
| **Bangalore** | **Tel. 2226 2633** |
| **Vijayawada** | **Tel. 257 6624** |
| **Vizag** | **Tel. 254 1099** |

**మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల హోటల్ సదరన్‌లో బస చేయండి. రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి/కామత్ రెస్టారెంట్లలో లభించును.**

**Head Office :** 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-110 005. Ph: 2573 9508, 2572 2210 (10 Lines). Fax: 011-2575 1308. e-mail: southerntravelsindia@vsnl.com

**Branch Office :** No. 7, Mustafa Towers, Near Hotel Ayodhya, Lakdi-ka-pul,Hyderabad-500 004. Ph: 2330 3561, 2331 8866. Cell: 98481 52883. e-mail : hyd1_southhyd@sancharnet.in

**HOTEL SOUTHERN**

**SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Ministry of Tourism, Govt. of India)

Serving since 35 years

**ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ**

SURYA:600:05

ముఖాన్ని కమ్మేయాలి.

జరిగిందదే! మరుసటిరోజు మహారాజు ఒళ్లు వెచ్చగా- వేడిగా అస్థిమితంగా ఉన్నట్లనిపించింది.

ఉదయం నుండి రాత్రెపుడవుతుందా అనే!

'ఏమి ఆడదది. ఆడదానికి ఇంత రసికతనా..!' అనే!

రెండోరోజు రాత్రి ముద్దులు-చాలనకూడదు మహారాజు. నుదురు మీది నుండి అంగుళం కూడా వదిలిపెట్టకుండా శరీరాన్నంతా ముద్దులతో తడిపేస్తోంది. అతని కళ్ళల్లో 'కోరిక' తాలూకు జ్వాల రగిలి ఎర్రటి చారలను మిగుల్చుతోంది. శరీరం అదే పనిగా జలదరిస్తోంది. ఆమె ప్రతి చర్యకి ఆయన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఆ గదిలో ప్రతిధ్వనిస్తున్నాయి.

ఆ రాత్రంతా రాజు ఉలికి ఉలికి పడుతూనే ఉన్నాడు.

తెల్లారింది.

రాజు విరహతాపంతో దహించుకుపోతున్నాడు. కన్నుల్లో మధురే! కాంక్షల్లో మధురే! బయటపడి ఎవరికైనా చెప్పుకుందామన్నా- 'ఇంకెవరికీ చెప్పకూడదు'ని కూడా ఒక షరతు.

మహారాణి పరిమళాదేవి రాజును పరీక్షగా చూసింది. ముసిముసిగా నవ్వుకుంది.

చివరిరోజు మూడోరోజు రాత్రి మందిరంలోకి రాజే ముందుగా వచ్చి వేచి చూస్తున్నాడు. ఈ విషయం తెలియని ఆ ఇద్దరూ వడివడిగా వచ్చేవాళ్ళల్లా ఆగిపోయారు.

''మహారాజా! దీపాలను ఆర్పివేయవలసిందిగా మనవి. మన ఒప్పందం ప్రకారం చీకట్లోనే కదా!'' అంది మధుర మత్తుగా.

అంతే! వెలుతురు వెదజల్లుతున్న దీపాలన్నీ ఠక్కున ఆరిపోయాయి.

ఆ ఇద్దరిలో ఒకరు వెనక్కి, మరొకరు గదిలోకి ఒకే సమయంలో అడుగు పెట్టారు. వస్తూనే ఆమె తన కురుల్లోంచి మల్లెల చెండును తెంచి గుప్పెట పట్టిన మల్లెల్ని ఆయన ముఖం మీదికి విసిరింది.

ఒప్పందం ప్రకారం ఇద్దరి మధ్యన మాటలుండవు. కేవలం చేతలే!

రాజు ఆలోచనంతా ఈరోజు గురించే! తాకితే చాలు అదుపు తప్పడానికి సిద్ధంగా ఉన్నాడు. 'కానీ ఈరోజు గడిస్తే ఆ సౌందర్యరాశి ఆసాంతం నా సొంతమే కదా!' కానీ మనసేమో ఒలికిపోతోంది క్షణక్షణానికి.

ఆమె రాజు శరీరాన్ని లతలా అల్లుకుంటోంది. వీపు మీద వాలుతోంది. అరికాళ్లలో తన కాలివేళ్లతో సున్నాలు చుడుతోంది. ఆయన పెదాలను తన కోర పన్నుల్లో బిగిస్తోంది. తన నాశికల్లోంచి వచ్చే వెచ్చటి గాలిని ఆయన ముఖమ్మీదకు ఒదులుతోంది.

అన్నీ భరించాలి. ఇవన్నీ జరుగుతున్నా రాజు చలించకూడదు. శిలలా కదలక, అలలా పొంగక- అలాగే ఉండిపోవాలి. పోతున్నాడు కూడా! వీపు మీద నఖచిత్రాలు, భుజాల మీద దంతక్షతాలు అయినా రాజు చలించడం లేదు. నిబ్బరంగా భరిస్తున్నాడు.

ఆమె క్షణక్షణం రెచ్చిపోతోంది. మహారాజు ప్రతిక్షణాన్ని మరణిస్తున్నట్లుగా భావిస్తున్నాడు.

ఏమైందో ఏమో! కొన్ని క్షణాలు ఆమె ఊరికనే ఉండిపోయింది. ఆయన ఛాతీమీద తల వాల్చి ఉబికి ఉబికి వస్తున్నాయి కన్నీళ్ళు. అవి విరహపు ఉప్పెన ఫలితం.

ఈ క్షణాలే రాజును అదుపు తప్పించాయి. ఎగిరెగిరి పడుతూ తల్లడిల్లిపోతున్నాడు. మగాడు- అహం విడిచి అన్నీ మరిచినప్పుడు ఏమని పిలవాలో మరి. లోకం ఏమైనా కానీ, ఈ క్షణం నిగ్రహించుకోవడం నావల్ల కాదనుకున్నాడేమో!

ఏది చెప్పినా వినే స్థితిలో లేడు. ఆమె కూడా ప్రతిఘటించడం లేదు.

ఆ మైకం...ఆ మత్తు వారిని తెల్లవార్లూ కలిపే ఉంచింది.

★ ★ ★

ఊహించినట్లుగానే మహారాజు నుండి కబురు వచ్చింది. 'మధుర' అనే చెలికత్తెను సమావేశ మందిరానికి గైకొని రమ్మని.


మధుర వెళ్లింది..వెంట మహారాణి కూడా!

మహారాజు వీరిద్దరినీ చూడగానే ఆశ్చర్యపోయాడు. అంతలోనే తమాయించుకుని...

''ప్రజలారా! మధుర అనే ఈ చెలికత్తె చేతిలో మేమోడిపోయాము. ఒక ఒప్పందం ప్రకారంగా ఆమె కోరుకున్నది మేము ఇవ్వవలసి ఉంది. అందులకు తామెల్లరూ కూడా...'' ఇంకా

## మంచి పాత్రలివ్వండి ప్లీజ్!

**రాణీ ముఖర్జీ తాజా చిత్రం 'బ్లాక్' అంతగా విజయం సాధించకపోయినా నటిగా ఆమెకి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఇలా కేవలం గ్లామర్ స్టార్లుగానే కాకుండా మంచి నటీమణులం మేము అనిపించుకోవాలని ఇప్పుడు చాలా మంది తారలు ఉబలాటపడుతున్నారట బాలీవుడ్‌లో. అలా రెడీ అవుతున్న తారల్లో అమీషా పటేల్ కూడా వుంది. తనకి నటనకు అవకాశం వుండే మంచి పాత్రల్ని ఇమ్మని నిర్మాతల్ని కోరుతోందిట. 'బ్లాక్'లాంటి వెరయిటీ కథా చిత్రాల్లో నటించాలని నాకు చాలా ఇంటరెస్టుగా వుందని చెబుతోంది. అంతే మరి! సంపాదన ఓ స్థాయికి వచ్చేశాక ఇక పేరు గురించేగా పాటుపడేది!**



ఏదో అనబోతుంటే ఉద్యోగస్తులూ...పౌరులూ హాహాకారాలు చేశారు. మంత్రులందరూ తలలు వాల్చారు. ఆఖరికి మన మహారాజు తన వ్యసనాలకి రాజ్యాన్ని కూడా తాకట్టు పెడుతున్నాడనుకుని కొంతమంది చింతిస్తున్నారు.

అంతలో మధుర అందరినీ వారిస్తూ మాట్లాడబోతుంటే ఉత్కంఠగా ఆగిపోయారు.

''మహారాజా! చూశారా! మీ ప్రజలే మీ వ్యవహారశైలికి ఎలా గగ్గోలు పెడుతున్నారో! సస్యశ్యామలంగా, నీతి కట్టుబాట్లతో విలసిల్లాల్సిన ఈ శృంగేరిపురాన్ని మీరు శృంగారపురంగా మార్చారు. ప్రభువులైన మీరే తప్పులు చేస్తూంటే ఇక మామూలు ప్రజలూరుకుంటారా? మీ రాజ్యంలో వీధి వీధికో వేశ్యావాటిక- వీటి చుట్టూ ఎంతోమంది పురుషులు తిరుగుతూ తమ భార్యలను పట్టించుకోకపోవడం వలన ఎన్ని సంసారాలు చిన్నాభిన్నమవుతున్నాయో మీకు తెలీదు.

ఒక భార్య తన భర్తకే పరిమితమైనప్పుడు- ఆ భర్త ఆ భార్యకే సొంతం కావాలి. మీరీ శాసనం అమలు పరచండి.

మన రాజ్యంలో వ్యక్తిత్వ రాహిత్యంగా బ్రతికే ఆడవాళ్ళుండరాదు. బ్రతకాలంటే ఏదో ఒక పని చేసుకోవచ్చు. ఆ పన్ను చూపించండి''

అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు.

''..భర్త బయట తిరుగుళ్ళు తిరుగుతున్నప్పుడు- ఆ భార్య మాత్రం ఎందుకు కోరికలను చంపుకోవాలి?

ఆమె కూడా అలాంటి తప్పు చేస్తానంటే మీ మగవాళ్లు ఒప్పుకుంటారా?

భర్త తన భార్యతోనే తప్ప మరెవ్వరితో కలిసుండరాదని కూడా ఆజ్ఞ జారీ చేయండి.

ఇది తమకూ వర్తిస్తుంది. ఇదే నా కోరిక'' అని ఆగింది.

సభ చప్పట్లతో మార్మోగిపోయింది.

''కళ్ళు తెరిపించావ్ మధురా! నీ చాతుర్యంతో నన్ను సమూలంగా మార్చివేశావ్! నీ మూలంగా మన రాజ్యంలో పూర్వపు కాంతి తప్పక వస్తుంది'' అంటూ సింహాసనం దిగి అంతఃపురంలో అడుగువేశాడు అజయసేనుడు.

మధుర, మహారాజు వెనుకే వెళ్ళి ''క్షమించాలి. మిమ్మల్ని మోసం చేశాను.

ఆ మూడు రాత్రులూ మీతో ఉన్నది నేను కాదు.

మీ పరిమళా దేవే!'' అంది మెల్లని స్వరంతో.

రాజు అమితాశ్చర్యానికి లోనై నమ్మలేనట్లు పరిమళాదేవిని చూశాడు. మహారాణి బుగ్గలు సిగ్గుతో ఇంకా ఎరుపెక్కాయి.

''అవును మహారాజా! ఆడవాళ్ళు కూడా అమాయకత్వంతోనో, అలసత్వంతోనో, శృంగారాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే పురుషులు చేజారిపోతున్నారు.

మన రాజ్యంలోని స్త్రీలల్లో చైతన్యం తేవడానికి నాకు మరో అవకాశం ఇవ్వండి'' అంది వేడుకుంటున్నట్లు.

''అవశ్యం! అలాగే కానిమ్ము. నీ అవసరం మా రాజ్యానికి అత్యవసరం. కానీ నీవు అవివాహితవై సూత్రాలు వల్లిస్తే వినేంత వెర్రివాళ్ళా మా ప్రజలు! మొదట నీ వివాహం జరగవలసిందే! అంతేకాదు మా రాజ్యపు వీరుడినే వివాహమాడి...మాతోనే ఉండిపోవాలి'' అన్నాడు మధురవైపు చూస్తూ.

మహారాణి పరిమళా దేవి మధురను దగ్గరకి తీసుకుని బుగ్గగిల్లింది. రాజు కూడా అభినందిస్తున్నట్లు మెడలోంచి ఒక హారాన్ని తీసి చేతికిచ్చాడు.

☆

# పాపం బిపాషా!

బాలీవుడ్ భామ బిపాషా బసు ఇప్పుడు తమిళనాట కూడా అడుగుపెట్టింది. విజయ్ హీరోగా ఇటీవలే వచ్చిన 'సచిన్' చిత్రంలో బిపాషా నాయిక. అయితే గతంలోనే ఆమె తమిళ తెరకి పరిచయం కావలసింది. కమల్ హాసన్ హీరోగా వచ్చిన 'పంచతంత్రం'లో నాయికగా అడిగినప్పుడు కాల్షీట్స్ సమస్యతో ఒప్పుకోలేకపోయిందిట. ఆ తర్వాత లేటెస్టు సినిమా 'ముంబాయి ఎక్స్‌ప్రెస్'లో అడిగినప్పుడు కూడా డేట్స్ ప్రాబ్లెమ్ వచ్చిపడిందిట. దాంతో కమల్‌లాంటి పాపులర్ నటుడితో నటించే చాన్స్‌ని తాను చేజార్చుకున్నట్టు తెగ వర్రీ అవుతోంది బిపాషా.

